

అధికారులతో మాట్లాడుతున్న మంత్రులు

ప్రధాని సభకు విస్తృత ఏర్పాట్లు

• బహిరంగ సభకు మూడు లక్షల మంది • 40 ఎకరాల విస్తీర్ణంలో సభా వేదిక
• అధికార పార్టీకి చెందిన ముఖ్యనేతకే కాంట్రాక్టు పనులు • హంగు, ఆర్భాటాలతో మోడీ సభ వేదిక ముస్తాబు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలు జిల్లా పర్యటనకు పెద్ద ఎత్తున నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. సభా వేదిక నిర్మాణానికి రూ.10 కోట్లలోనే నిధులను వెచ్చిస్తుంది. అత్యంత ఖరీదైన హంగు ఆర్భాటాలతో భారీ ఎత్తున ఏర్పాట్లను చేస్తున్నారు. ఒకపక్క అధికార యంత్రాంగంతో పాటు మరోపక్క కూటమి నేతలు ప్రధాని పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షణ చేస్తున్నారు. ఈనెల 16న ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు వస్తున్నారు. ఢిల్లీ ఎయిర్పోర్టు నుండి నేరుగా ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుండి నేరుగా శ్రీశైలానికి ప్రత్యేక హెలికాప్టర్లో బయలుదేరి వెళ్లి భ్రమరాంభ మల్లికార్జునులను దర్శనం చేసుకుంటారు. అక్కడినుండి నేరుగా హెలికాప్టర్లో నన్నూరు గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ వేదికకు మోడీ చేరుకుంటారు. ప్రధాని మోడీ బహిరంగ సభ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ సభ నిర్వహణకు ప్రత్యేకంగా సీనియర్ ఐఎఎస్ అధికారి గతంలో జిల్లాలో కలెక్టర్గా పనిచేసిన వీరపాండ్యన్ ప్రత్యేక అధికారిగా నియమించింది. ఆయనతో పాటు మరో 10 మంది ఐఎఎస్ అధికారులను నియమించారు. మంత్రులు బీసీ జనార్ధన్రెడ్డి, టీజీభరత్, ఎన్ఎండి ఫరూక్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. వీరితో పాటు జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు ఇతర శాఖ మంత్రులు కూడా పర్యటన ఏర్పాట్ల పనుల్లో ఉన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజులకు ఓసారి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యటన ఏర్పాట్లపై సమీక్షిస్తున్నారు.

అధునాతన అంగులతో సభా వేదిక నిర్మాణం

నన్నూరు సమీపంలో ఏర్పాటు చేసిన ప్రధాని మోడీ బహిరంగ సభ వేదికను అధునాతన హంగులతో నిర్మిస్తున్నారు. సుమారు 40 ఎకరాల విస్తీర్ణంలో కీలక వేదికను నిర్మిస్తున్నారు. ఈ వేదికకు సుమారు 3 లక్షల మందికి సిట్టింగ్కు, పార్కింగ్ సదుపాయాలు, మీడియా జోన్, విఐపి గ్యాలరీలు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సభ ప్రాంగణం సుమారు 450 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్నారు. రహదారుల్లో ట్రాఫిక్ డైవర్షన్, సీసీ కెమెరా పర్యవేక్షణ, డ్రోన్ కెమెరాలు, బాంబ్ స్క్వాడ్ తనిఖీలు, పోలీస్ పికెట్స్ మొదలైనవి ఏర్పాటు చేస్తున్నారు. ప్రజల రాకపోకలకు సౌకర్యంగా సభకు ప్రజుల తరలించేందుకు 10,000 ఆర్టిసి, స్కూలు, ఇతర బస్సులు , ఇతర వాహనాలు ఏర్పాటు చేశారు. వాహనాల పార్కింగ్ కోసం 347 ఎకరాల పెద్ద ప్రాంగణాలను సిద్ధం చేసి ఉంచారు. ప్రవేశ ద్వారాలు, వీఐపీ మరియు మీడియా అస్థానాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది

సభా వేదిక నిర్మాణానికి రూ కోట్లల్లో ఖర్చు

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగించే సభా వేదిక నిర్మాణానికి దాదాపుగా రూ. 10 కోట్లు ఖర్చు చేస్తున్నారు. టెంటు, వేదిక, లాజిస్టిక్స్, భద్రత, ప్రజల రవాణా, ఆహారం, తదితర అన్ని ఏర్పాట్లకు మరో రూ.10 కోట్లు వెచ్చించారు. మొత్తంగా వందలాది కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఖర్చు విభజన ఇలా ఉంటుంది తాత్కాలిక టెంట్లు, వేదిక, సౌండ్ , లైటింగ్ ఏర్పాటుకు నాలుగు నుండి రూ.ఐదు కోట్ల, భారీ భద్రత , విఐపి సంరక్షణకు ప్రత్యేకంగా ఖర్చు చేపడుతున్నారు. ఈ బహిరంగ సభ నిర్వహణను మొత్తం అధికార పార్టీకి చెందిన ఓ ముఖ్య నేత కాంట్రాక్టు దక్కించుకున్నారు. తాత్కాలిక సెట్టింగులే కాబట్టి, కొన్ని నాణ్యత లేకుండా పను చేస్తున్నారు.

బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల 16న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన ఏర్పాట్లు త్వరగా పూర్తి కావాలని మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం నన్నూరు సమీపంలోని రాగ మయూరి కాలనీ వద్ద జరుగుతున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభ వేదిక ఏర్పాట్లను మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డిలు పరిశీలన చేశారు. అక్కడే అధికారులతో మంత్రులు భేటీ అయ్యారు. రేపటిలోగా బహిరంగ సభ వేదిక ఏర్పాట్లని పూర్తి కావాలని ఆదేశించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఆహారం తాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్ వద్దా ఏర్పాట్లు చేయాలన్నారు. పర్యటన ఏర్పాట్లు ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు. మంత్రితోపాటు ప్రధాని ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్ వీర పాండియన్ జిల్లా కలెక్టర్ సిరి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ఎమ్మెల్యేలు గౌరు చరిత బొగ్గుల దస్తగిరి కెడిసిసి బ్యాంకు చైర్మన్ విశ్వవర్ధన్ రెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్ సుంకాలను ఆపాలి

- చర్చా వేదికలో నాయకుల డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ట్రంప్ విధించిన సుంకాలను మోడీ ప్రభుత్వం దీటుగా ఎదుర్కోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల డిమాండ్ చేశారు. 'ట్రంప్ విధించిన సుంకాలు-భారత్ పై ప్రభావం' అనే అంశంపై చర్చ వేదిక స్థానిక కార్మిక కర్షక భవన్ ఆవరణం ఐలమ్మ భవన్ లో సిపిఎం నగర కమిటీల ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నగేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ చర్చ వేదిక పి. నిర్మల, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, న్యూ సిటీ, ఓల్డ్ సిటీ కార్యదర్శులు టి.రాముడు, ఎం రాజశేఖర్ లు మాట్లాడారు. ట్రంపు తను చెప్పినట్లు రష్యా నుండి భారత్ ఆయిల్ కొనుగోలుని ఆపాలని, అమెరికా ఎగుమతులపై సుంకాలను రద్దు చేయాలని, భారత ప్రభుత్వానికి అల్టిమేట్ జారీ చేసి చివరకు 50శాతం సుంకాలను, హెచ్1బి వీసా పై లక్ష డాలర్ల ఫీజును ప్రయోగించాడని, దీన్ని తీవ్రంగా వ్యతిరేకంచాల్సిన మోడీ ప్రభుత్వం నోరు మెదపకుండా మౌనం వహించడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. ట్రంపు సుంకాల ప్రభావంతో భారతదేశంలోని మొక్కజొన్న, పత్తి, గోధుమ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఆక్వా రైతాంగం నష్టపోతుందని తెలిపారు. ముఖ్యంగా రొయ్యల పెంపకం తయారీలో ఆక్వా పరిశ్రమలు దేశవ్యాప్తంగా 241 ఉంటే అందులో ఆంధ్రప్రదేశ్ 171 ఉన్నాయని, అందులో పని చేసే 40 లక్షల మంది ఉపాధి ప్రమాద లో పడిందని తెలిపారు. ఫార్మా, లెదర్, కెమికల్, ఆటోమొబైల్ పరిశ్రమల విడిభాగాల తయారీపై తీవ్రమైన ప్రభావం వల్ల భారతదేశం దాదాపు 48.7 బిలియన్ డాలర్ల వాణిజ్యంపై ప్రభావం పడుతుందని తెలిపారు. భారతదేశం నుండి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుండి టెక్నికల్ ఎడ్యుకేషన్ లో గ్రాడ్యుయేషన్ పొందిన అనేకమంది అమెరికాకు ఉపాధి కోసం వెళ్లాల్సి వస్తే వీసా ఫీజు రూ.88 లక్షలకు పెంచడంతో టెక్ పరిశ్రమల పైన, ఆ సర్వీస్లో పనిచేస్తున్న యువత పైన తీవ్రమైన ప్రభావం పడిందని తెలిపారు. ఇంత దుర్మార్గంగా ట్రంపు వ్యవహరిస్తున్న దాన్ని ప్రశ్నించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న మోడీ ప్రభుత్వం ఉంటే అలాంటి నరేంద్ర మోడీని కర్నూలుకు పిలిచి వందల కోట్లు ఖర్చుపెట్టి పొగడ్తలతో ముంచేత్తడానికి ప్రయత్నం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి వైఖరి హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. వీరికి రాష్ట్ర ప్రయోజనాలు పట్టవన్నారు. కేవలం మోడీ భజన చేయడమే పరమావధిగా పెట్టుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ చర్చ వేదికలో సిఐటియు నగర కార్యదర్శులు విజయ రామాంజనేయులు, ఆర్ నరసింహులు, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి.గురు శేఖర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి. రాఘవేంద్ర, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నగర అధ్యక్షులు నాగరాజ్, ఆవాజ్ జిల్లా నాయకులు ఎస్ఎండి షరీఫ్, కెవిపిఎస్ నగర అధ్యక్షులు ఏసు తదితరులు మాట్లాడారు. సిఐటియు నగర అధ్యక్షులు అబ్దుల్ దేశాయ్, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ సాయి బాబా, సుధాకరప్ప రామకృష్ణ నగర నాయకులు కుమార్, శ్రీనివాసులు కెవిపిఎస్ జిల్లా నాయకులు రోశన్న, సిఐటియు నాయకులు నాగస్వాములు, కుమార్ పాల్గొన్నారు.

చర్చా వేదికలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నిర్మల

ప్రధాని పర్యటన పరిసరాల్లో డ్రోన్ల ఎగురవేత నిషేధం

• 14 నుంచి 16వరకు ఆంక్షలు అమలు • 7,500 మంది పోలీసులతో పకడ్బందీ భద్రత
• సభా ప్రాంగణంలో 200 సిసి కెమెరాలతో గట్టి నిఘా • భద్రత చర్యలు మరింత కట్టుదిట్టం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఈ నెల 16న కర్నూలులో ప్రధాని పర్యటన నేపథ్యంలో పకడ్బందీ భద్రతా ఏర్పాట్ల గురించి బందోబస్తు నిమిత్తం విచ్చేసిన అడిషనల్ ఎస్పి స్థాయి నుండి ఎస్ఐ స్థాయి పోలీసు అధికారులతో జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ మాట్లాడి దిశా నిర్దేశం చేశారు. సోమవారం కర్నూలు , పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు సమీపంలో పసుపుల రోడ్డులోని యుబిఆర్ కన్వేన్షన్ హాలులో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసు అధికారులకు బ్రీఫింగ్ చేశారు. ఎస్పి మాట్లాడుతూ పార్కింగ్ ప్రదేశాలు, బహిరంగ ప్రదేశం, రూట్ డైవర్షన్స్ గురించి వివరిస్తూ జియో గ్రాఫికల్ మ్యాప్ను చూపిస్తూ మాట్లాడారు. అడిషనల్ ఎస్పి స్థాయి నుండి ఎస్ఐ ర్యాంకు అధికారులు ఆయా సెక్టార్ ఇంచార్జ్ ఐపిఎస్ల దగ్గర విధులు నిర్వహించాలన్నారు. బహిరంగ సభ ప్రదేశం దగ్గర ఏడుగురు ఎస్పి స్థాయి అధికారులను కేటాయించామన్నారు. ప్రధాన మంత్రికి అత్యంత భద్రత ఉంటుందన్నారు. ప్రధాన మంత్రి బహిరంగ సభకు దగ్గరగా ఉన్నప్పుడు గాని, బహిరంగ సభ నుండి వచ్చే, వెళ్లే సమయంలో బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు ఫోటోలు, వీడియోలు తీయరాదన్నారు. డిజిపి కంట్రోల్ రూమ్ నుండి సిసి కెమెరాల నిఘా ఉంటుందన్నారు. సుమారు 7,500 మంది పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించామన్నారు. అందరూ బాధ్యతగా పని చేయాలన్నారు. ఎయిర్ పోర్టు దగ్గర, బహిరంగ సభ, పబ్లిక్ గ్యాలరీలు , పార్కింగ్ ప్రాంతాల దగ్గర అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానితులు కన్పిస్తే వెంటనే పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, నంద్యాల జిల్లాల నుండి 7 వేల బస్సులలో ప్రజలు బహిరంగ సభకు వస్తారన్నారు.ఇందులో 3 వేల బస్సులు ఆర్ టి సి కి చెందినవి , 4 వేల ప్రవేట్ బస్సులలో ప్రజలు ప్రధానమంత్రి బహిరంగ వస్తారన్నారు.

ముఖ్య గమనిక...

ప్రధాన మంత్రి పర్యటన ప్రాంతాలలో ఈనెల 14నుంచి నుండి 16 వరకు కర్నూలు సబ్ డివిజన్లో నోఫ్లైజోన్ఫర్ డ్రోన్స్గా ప్రకటించామన్నారు. భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసేందుకు గట్టి చర్యలు చేపట్టామన్నారు. డ్రోన్ కెమెరాలను ఎవరూ కూడా వినియోగించరాదన్నారు. ఎవరైనా పోలీసుల నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. అందరూ సహకరించాలన్నారు. ఆయా జిల్లాల నుండి వచ్చిన ట్రైనీ ఐపిఎస్లు , అడిషనల్ ఎస్పీలు , డిఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

సిఐటియు నేత ఇబ్రహీం ఆకస్మిక మృతి

ప్రజాశక్తి- సి బెళగల్

సి బెళగల్ మండలం సిఐటియు నేత ఎస్.ఇబ్రహీం (56) సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. పొలంలో పని చేస్తూ ఉండగా ఛాతిలో నొప్పి అంటూ కుప్పకూలీ పోయాడు. కుటుంబీకులు కూడా పనిలో ఉంటూ ఇది గమనించి ఆసుపత్రికి తరలించే యత్నం చేశారు. ఛాతిలో నొప్పి తీవ్రమై ప్రాణాలు విడిచాడు. ఈయన మండలకార్యదర్శిగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. ఏకగ్రీవంగా మూడు సార్లు ఎన్నికై ఇటీవల ప్రాంతీయ సభ్యులుగా కూడా రాణించారు. ఆయనకు భార్య,ముగ్గురు కూతుళ్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఇబ్రహీం మతి పట్ల పలువురు సంతాపం

సిఐటియు నాయకునిగా మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న ఇబ్రహీం ఇక లేరని పలువురు నాయకులు నివాసానికి చేరుకొని మృత దేహానికి నివాళులు అర్పించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జె. మోహన్, సిఐటియు తాలూకా అధ్యక్షులు గఫూర్మియ్యా, ఎఐటియుసి శాఖ కార్యదర్శి మల్లికార్జున, అధ్యక్షులు శేషు, హమాలీ సంఘం మండల అధ్యక్షులు రంగన్న, అధ్యక్షులు సుందరాజు, సభ్యులు భాస్కర్, ఖాజా తదితరులు సంతాపం వ్యక్త చేశారు. ఆయన కుంటుంబ సభ్యులను ఓదార్చారు.

విధుల్లో చేరిన 44 మంది కొత్త టీచర్లు

సి బెళగల్ :ఇటీవల 2025డిఎస్సిలో ఎంపికయిన ఉపాధ్యాయులు సుమారు 44 మంది విధుల్లో చేరారు. ముందుగా విద్యా వనరుల కేంద్రానికి వెళ్లగా అక్కడ విద్యాధికారులు స్వాగతం పలికారు. అక్కడ నుండి విధులు చేయాల్సిన గ్రామాల్లో పాఠశాలలో మొదటి విద్యా బోధన అందించారు. మొదటి రోజు ఉపాధ్యాయులుగా స్థానం దక్కిందన్న ఉత్సాహతంలో మీడియాతో హర్షం వ్యక్తం చేశారు.

ఆర్పిఐలు, ఒబిల కష్టాలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రధాని పర్యటన సందర్భంగా ఆర్పిలు, ఒబిలతో సోమవారం సమావేశం సాయంత్రం ఏడున్నర గంటల వరకు పెట్టుకొని వదలడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కోట్లు ఖర్చు పెడుతున్నారు ఏదైనా బస్ ఏర్పాటు చేసి ఆర్పిలను ఒబిలను మున్సిపల్ ఆఫీసు, రాజవిహార్ ,కలెక్టరేట్, పాత బస్ స్టాండ్కు 4 బస్ లు ఏర్పాటు చేసి పంపి ఉంటే బాగుడేది కదా అని అంటున్నారు. ఆర్పిలు, ఒబిల పట్ల శ్రద్ధ వహించని అధికారులు మీటింగ్ నిర్వాహకులు రాత్రి 7.30 దాటింది. ఇంటికి వచ్చి వంటచేసుకోవాలి, ఆటో వారు కూడా డబ్బులు ఎక్కువ అడుగుతారు. గమ్యస్థానం వెళ్లడానికి సోమవారం సమావేశం అయిన తర్వాత ఇంటికి రావటానికి ఆర్పిలు ఒపిలు లు ఇబ్బంది పడ్డారు.

రేపు సాయంత్రం మంత్రితో సమావేశం

కర్నూలు వార్డులకు సంబంధించి గౌరవ మినిస్టర్ రేపు సాయింత్రం 5 గ. లకు సుంకేసుల రోడ్ లో ఉన్న ఫంక్షన్ హాలులో పిఎం ప్రోగ్రామ్కు సంబంధించి కోఆర్డినేటర్ల మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్ కు ప్రతి సమాఖ్య నుండి ముగ్గురు (ఒక అర్పి , ఇద్దరు ఆక్టివ్ సభ్యుల ప్రకారంబస్కు ఒకరి చొప్పున పేర్లు ఇచ్చారు.) వారందరూ కూడా రేపు సాయంత్రం 5 గంటలకు ఎంఆర్సి ఫంక్షన్ హాలుకు రావాలి. ఎవరు కూడా ఆబ్సెంట్ కాకూడదు. ఈ మీటింగ్కు జిఎస్ డబ్ల్యూ స్టాఫ్ , , వార్డ్ ఇంచార్జీ లు కూడా రావడం వస్తారని తెలిపారు.

సమపాళ్లలో రాష్ట్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

-పేదలకు జిఎస్టి తగ్గింపు వరం
-మద్యంతో మహిళల తాళిని తాకట్టు పెట్టిన వైఎస్ జగన్
-ప్రధాని సూపర్ జిఎస్టి సూపర్ సక్సెస్ సభను జయప్రదం చేయాలి
-టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, మంత్రులు నిమ్మల , టిజి భరత్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : రాష్ట్రాన్ని సమపాళ్లలో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పళ్ళ శ్రీనివాసులు, నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి టిజి. భరత్ అన్నారు. పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ సర్కిల్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి , టిడిపి కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం విలేకరుల సమావేశాన్ని టిడిపి జిల్లా కార్యాలయంలో టిడిపి జిల్లా అధ్యక్షులు పి.తిక్కా రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. పల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ... జిల్లాలో సూపర్ జిఎస్టి సూపర్ సక్సెస్ సభను నిర్వహించడానికి జిల్లాలోని కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు అత్యంత ఉత్సాహంగా ఉన్నాన్నారు. ఇదివరకు నిర్వహించిన కడప,అనంతపురం సభలలో కంటే అత్యంత జన సమీకరణ ద్వారా భారీ ఎత్తున సభను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రానికి అన్ని విధాల సమపాళ్లలో అభివృద్ధి ఫలాలను అందేలా చూడాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. కర్నూలు జిల్లాను డ్రోన్హబ్ గా, అనంతపురం జిల్లాను స్పేస్ హబ్ గాను, విశాఖలో రూ.8500 కోట్ల ఫారిన్ డైరెక్టు ఇన్వెస్ట్మెంట్ ద్వారా డేటాహబ్ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధమయిందన్నారు. ఈనెల 14న డేటా హబ్ను ప్రారంభించనున్నామన్నారు. అమరావతి అభివృద్ధిని ఇప్పటికే చేపట్టిందన్నారు. రాష్ట్రాన్ని స్వర్ణం దామంగా మార్చాలి అన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర జల వనరుల శాఖ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. ఎక్కడైనా ధరలు ప్రతినిత్యం పెరుగుతూ పోవడమే తప్ప తగ్గిన దాఖలాలు లేవని అన్నారు. కూటమి ప్రభుత్వం జిఎస్టిని తగ్గించడం ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు ధరలు భారీ ఎత్తున తగ్గాయన్నారు. దీని ద్వారా నిత్యవసర వస్తువుల ధరలు ఎల్ఐసి, వాహనాలు, ఎలక్ట్రానిక్స్ గూడ్స్ తదితర అంశాల్లో పెద్ద ఎత్తున పేదలకు లాభం చేకూరిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు ఓవైపు నష్టం చేకూరిన జిఎస్టి తగ్గింపు వల్ల పేద మధ్యతరగతి ప్రజానీకానికి ఓవరంగా మారిందన్నారు. జిఎస్టి తగ్గింపు వల్ల ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు ఆదాయం అవుతుందన్నారు. ముఖ్యంగా రాయలసీమలోని హంద్రీనీవా, గోరుకల్లు చిత్రావతి గండికోట మొదలైన రిజర్వాయర్లన్నిటిని పూర్తి చేసి నీటిని నింపే కార్యక్రమానికి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. అది రాయలసీమ పట్ల చంద్రబాబు నాయుడు కున్న శ్రద్ధ అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో మద్యాన్ని తాకట్టు పెట్టి రూ.25 వేల కోట్ల అప్పులు తెచ్చారన్నారు. ఇది మహిళల తాళిబొట్లను తాకట్టు పెట్టడమే అవుతుందన్నారు. మద్యం తయారీలోనూ అమ్మకాల్లోనూ తన చెప్పు చేతల్లో పెట్టుకుని నడిపించి రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి నాశనం చేశారన్నారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు కర్నూలులో పారిశ్రామిక కారిడారుగా ప్రకటించారన్నారు. శ్రీశైలంలో ఫైవ్ స్టార్హోటల్ను ఏర్పాటు చేయనున్నామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జిల్లాకు వస్తున్న సందర్భంగా ఎలాంటి వరాలు కురిపించనున్నాడో వేచి చూడాలన్నారు. కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ బీటి నాయుడు, కెడిసిఇఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కార్పొరేషన్ల డైరెక్టర్లు థరూర్ జేమ్స్, రవి, లక్ష్మీనారాయణ, ముంతాజ్ బేగం, కార్పొరేటర్లు రామాంజనేయులు కురువ పరమేష్, అబ్బాస్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి అధ్యక్షుడు శ్రీనివాస్, భరత్

విచ్చలవిడిగా నకిలీ మద్యం

వైసిపి పోరుబాటలో మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

ప్రజాశక్తి-పత్తికొండ: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విచ్చలవిడిగా నకిలీ మద్యం విక్రయాలు జరుగుతున్నయని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ధ్వజమెత్తారు. సోమవారం పత్తికొండలో ఎక్సైజ్ కార్యాలయం ముందు పత్తికొండ ఎంపిపి నారాయణదాసు ఆధ్వర్యంలో పత్తికొండ, తుగ్గలి, మద్దికేర, క్రిష్ణగిరి వెల్దుర్తి వైసిపి శ్రేణులు పెద్ద ఎత్తున ధర్నా చేశారు. పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, పత్తికొండ మాజీ ఎంపిపినాగరత్నమ్మ మాట్లాడారు. ప్రజల ప్రాణాలను ఫణంగా పెట్టి కూటమి నాయకులు అక్రమ మద్యం వ్యాపారం చేస్తూ కోట్లకు పడిగెత్తారన్నారు.పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా గుడి బడి సంబంధం లేకుండా వీధి వీధికి బెల్ట్ షాపులు నెలకొల్పి నకిలీ మద్యాన్ని ప్రజలకు అమ్ముతూ వారి ప్రాణాలను బలిగొంటున్నారని మండిపడ్డారు. మద్ది కేర మండలం యడవలి గ్రామానికి చెందిన పెద్దన్న అనే వ్యక్తి అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణంలోని టిడిపి నాయకుడు బార్లలో నకిలీ మద్యం తాగి చనిపోయారన్నారు. కంగాటి శ్రీదేవి, వైసిపి శ్రేణులతో కలిసి ఎక్సైజ్ ఎస్ఐ ప్రవీణ్ నాయక్ కు కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

కోడుమూరు: నారావారి నకిలీ మద్యంతో అమాయక ప్రజల ప్రాణాలు బలి తీసుకుంటున్నారని వైసిపి కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ మండిపడ్డారు. నకిలీ మద్యం తయారీని ఒక పరిశ్రమలా మార్చి, దానిని రాష్ట్రవ్యాప్తంగా సరఫరా చేస్తూ, ప్రజల ప్రాణాలు హరిస్తున్న టిడిపి నాయకుల వైఖరి, కూటమి ప్రభుత్వ మద్యం విధానాలకు వ్యతిరేకంగా సోమవారం వైసిపి ఇన్చార్జ్ ఆదిమూలపు సతీష్ ఆధ్వర్యంలో పోరుబాట చేపట్టారు. మాజీ కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్రెడ్డి ఆదేశాల మేరకు కోడుమూరు పట్టణంలో భారీ ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టి, ఎక్సైజ్ శాఖ కార్యాలయాల ఎదుట ధర్నా చేశారు. అనంతరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులకు వైసిపి నాయకులు వినతిపత్రం సమర్పించారు. లాయర్ ప్రభాకర్, మండల కన్వీనర్ రమేష్ నాయుడు, జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, ఏకాంబరం, చంద్రశేఖర్ రెడ్డి, గిడ్డయ్య, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారికి వినతి ఇస్తున్న కంగాటి శ్రీదేవి

ఎక్సైజ్ అధికారికి వినతి ఇస్తున్న ఎ.సతీష్ , తదితరులు

బుగ్గరామేశ్వర దేవాలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం

కాల్వ బుగ్గ అభివృద్ధికి ప్రణాళిక

-ఎమ్మెల్యే గౌరు చరిత
-నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కాల్వబుగ్గ దేవాలయ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించినట్లు ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి తెలిపారు. సోమవారం ఓర్వకల్ మండలంలోని కాలువబుగ్గ రామేశ్వర దేవాలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం చేసింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు టిడిపి ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డి, టిటిడి బోర్డు నెంబర్ మల్లెల రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో దేవాలయంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అవసరమైతే టిటిడి ద్వారా నిధులను మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దేవాలయ కమిటీ చైర్మన్గా నారాయణ ఇతర పాలకమండలి సభ్యులు చేత ఇఒ మద్దిలేటి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో హుసేనాపురం సహకార సొసైటీ చైర్మన్ సిఎస్ సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విఒఎల అక్రమ తొలగింపులు ఆపాలి

మహాసభలో పిఎస్.రాధాకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్: విఒఎల ఉద్యోగులపై రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు అపాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, జె.మోహన్ డిమాండ్ చేశారు. సోమవారం ఎపి.వెలగు విఒఎ ఉద్యోగసంఘం జిల్లా మహాసభలు ఇ.సుంకన్న అధ్యక్షతన అరుణమ్మ నగర్ (సిఐటియు) కార్యాలయంలో నిర్వహించారు. పిఎస్.రాధాకృష్ణ, జిల్లా నాయకులు జె.మోహన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పొదుపు మహిళలకు అన్ని రకాల సహాయ,సహకారాలు అందించడంలో కీలక పాత్ర వహిస్తున్న విషయం అందరికీ తెలుసన్నారు. అటువంటి వారికి చాలిచాలని వేతనా లు యివ్వడం ఎంతవరకు సమంజసమన్నారు. ఆ వేతనాలు కూడా రెగ్యులర్గా యివ్వడం లేదని, టిఎ, డిఎలు యివ్వడం లేదని, మరొపక్క రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపు చేస్తున్నారన్నారని అన్నారు. ఇలాంటి చర్యలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూనే మరొ పక్క మోడీ ప్రభుత్వం దాదాపు శతాబ్దాల క్రితం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టా లను మార్చి నాలుగు కోడ్లగా మార్చిందన్నారు. ఎనిమిది గంటల పని దినాలను 10,12,14 గంలకు పెంచడం కనీస వేతనం, సౌకర్యాలకు దూరమవుతున్నారన్నారు. మహిళలు రాత్రిపూట పనిచేయకూడదనే నిబంధనను తొలగించడం దురదృష్టకరమన్నారు. వాటికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. నూతన అధ్య క్షులుగా బి.రంగన్న, ఉపాధ్యక్షు లుగా కుమార్, మారెప్ప, సూర్య చంద్ర, సృజన, ప్రధాన కార్యదర్శి బి.మద్దిలేటి, కార్యదర్శులుగా ఇ. సుంకన్న, రామకృష్ణ, హరిత, కళ్యాణిలతో పాటు 23 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అంజిబాబు

'గో బ్యాక్ మోడీ'ని జయప్రదం చేయండి

- సిపిఎం, సిపిఐ జిల్లా నాయకులు అంజిబాబు, భూపేష్

ప్రజాశక్తి-ఆలూరు

ఈ నెల 15న చేపట్టే 'గో బ్యాక్ మోడీ' కార్యక్రమానికి జయప్రదం చేయాలని సిపిఎం, సిపిఐ జిల్లా నాయకులు ఎమ్‌డి.అంజిబాబు, కె.భూపేష్ కోరారు. సోమవారం ఆలూరులోని జ్యోతిబసు కార్యాలయంలో సైనా అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ జిఎస్‌టి సుంకాల తగ్గింపు ఘనకార్యం గురించి మాట్లాడేందుకు ఈనెల 16న కర్నూలుకు వస్తున్నారని, అధికారంలోకి వచ్చిన 16 నెలల్లో రాష్ట్రానికి నాలుగు సార్లు వచ్చి రాష్ట్రాభివృద్ధికి నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు. రాష్ట్ర విభజన సందర్భంగా రాష్ట్రానికి చట్టబద్ధంగా ఇచ్చిన ప్రత్యేక హోదా, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం, కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి నిధులు ఇవ్వలేదని తెలిపారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు శత విధాలుగా ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని పట్టించుకోని కూటమి ప్రభుత్వం బిజెపి కొమ్ముకాస్తూ భజన చేస్తోందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిరసన ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో ఆలూరు, హాలహర్వి, హొళగుంద, చిప్పగిరి మండల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి వి.హనుమంతు, సీనియర్ నాయకులు కెవి.నారాయణస్వామి, షాకీర్, కృష్ణ, వెంకటేశ్వర్లు, విఠల్, సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, రంగన్న, గోపాల్, సిద్ధి లింగ పాల్గొన్నారు.

పత్తి రైతుకు యాప్ గండం..!

- కొనుగోలుకు కపాస్ కిసాన్ యాప్ - స్లాట్ బుక్ చేసుకొంటేనే కొనుగోళ్లు... - చదువురాని, స్మార్ట్‌ఫోన్ లేని రైతుల పరిస్థితి ఏమిటి..?

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఈ ఏడాది పత్తి రైతులపై ప్రకృతి వైపరీత్యాలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం చిన్నచూపు చూస్తున్నాయి. అధిక వర్షాలతో ఒకవైపు పత్తి రైతుకు నష్టం వాటిల్లుతుంటే.. మిగిలిన పత్తినైనా అమ్ముకుందామంటే కేంద్రం సవా లక్ష కొర్రీలు పెడుతోంది. పత్తి కొనుగోళ్లలో కొత్త యాప్‌ను ప్రవేశపెట్టి మరో ఇబ్బంది తెరతీసింది. ఈ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకుంటేనే కొనుగోళ్లు చేపడతారు. చదువు రాని, స్మార్ట్ ఫోన్ లేని రైతుల పరిస్థితి ఏమిటనే పలువురు ప్రశ్నిస్తున్నారు...

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పత్తి కొనుగోళ్ల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 'కపాస్ కిసాన్' మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. పత్తి పంట సాగు చేసిన రైతులు ఈ యాప్‌లో ఎన్‌రోల్, స్లాట్ బుకింగ్ తప్పనిసరి చేసింది. ఆ విధంగా చేసుకున్న రైతుల పత్తిని మాత్రమే సిసిఐ కొనుగోలు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ కొత్త విధానంపై రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కేంద్రం పెట్టిన ఈ నిబంధనతో చదువురాని, స్మార్ట్ ఫోన్ లేని రైతుల పరిస్థితి ఏమిటనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి.

స్లాట్ బుక్ చేస్తేనే.. పత్తి కొనుగోలు...

కేంద్ర ప్రభుత్వం ఈఏడాది కొత్తగా పత్తి కొనుగోళ్లలో స్లాట్ బుకింగ్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. కపాస్ కిసాన్ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు అదే యాప్‌లో పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఏ రోజు, ఏ సమయంలో, ఏ జిన్నింగ్ మిల్లుకు పత్తి తీసుకొస్తారనే అంశాలను పొందుపరిచి స్లాట్ బుక్ చేసుకోవాలి. అలా చేస్తేనే ఆ రైతు నుంచి పత్తిని కొనుగోలు చేస్తారు. స్లాట్ బుక్ చేసుకున్న రైతులు ఆ సమయానికి అక్కడికి చేరుకోవాలి. లేకపోతే పత్తి కొనుగోలు చేయరు. లేకపోతే మళ్లీ స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది.

కపాస్ యాప్‌పై రైతుల గుస్సా..

పత్తి అమ్మకాల్లో కపాస్ యాప్‌ను ప్రవేశపెట్టడం, రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్ విధానంపై పత్తి రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల్లో చాలా మంది నిరక్షరాస్యులున్నారు. చాలా మంది రైతులకు ఫోన్లు ఉన్నా స్మార్ట్ ఫోన్లు ఉండవు. ఆధార్‌తో అనుసంధానమైన ఫోన్ నెంబర్‌తోనే యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ఏ విధంగా సాధ్యమవుతుందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఒకసారి స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత వివిధ కారణాలతో ఆలస్యంగానో లేక మొత్తంగానో వెళ్లలేక పోతే, రైతులు మళ్లీ స్లాట్ బుక్ చేసుకొని వేచి చూడాలి. సాధారణంగా రైతులు తమకు దగ్గరలోని కొనుగోలు కేంద్రాలకు వారికి వీలైన సమయంలో పత్తిని తీసుకెళ్తారు. అక్కడికి తీసుకెళ్లిన తర్వాత యాప్‌లో రిజిస్ట్రేషన్, స్లాట్ బుక్ చేస్తేనే కొనుగోలు చేస్తామంటే రైతులు తిరిగిపోయే ప్రమాదం ఉందని అధికారులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాప్‌ను ప్రవేశ పెట్టిన దీనిపై రైతులకు కనీస అవగాహన కల్పించకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పత్తి రైతులు పత్తిని అమ్ముకు నేందుకు నానా కష్టాలు పడాల్సిందేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



యాప్‌పై అవగాహన కల్పిస్తాం

- కె.గోవిందు, ఎంపిక శ్రేణి కార్యదర్శి, ఆదోని మార్కెట్ యార్డు

సిసిఐ కొనుగోలు సులభతరం కోసం.. నూతనంగా కపాస్ కిసాన్ యాప్ తీసుకొచ్చారు. ఈ యాప్‌పై రైతులకు త్వరలో అవగాహన కల్పిస్తాం.

మాకు స్మార్ట్ ఫోనే లేదు...

- రైతు మల్లేష్, పెద్దహరివాణం గ్రామం



మాకు స్మార్ట్ ఫోనే లేదు. ఎలా నమోదు చేసుకోవాలి..? మేమైనా ఉద్యోగస్తులమా... చదువురాని నిరక్షరాస్యులం... అలాంటప్పుడు యాప్‌లో పత్తి అలా అమ్ముకోవాలి.. ప్రభుత్వం స్పందించి వెంటనే యాప్‌ను రద్దు చేయాలి.

ఎన్‌రోల్ కోసం 24 అంశాలు

పత్తి రైతులు మొదటగా తమ స్మార్ట్‌ఫోన్‌లో 'కపాస్ కిసాన్ యాప్'ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. తర్వాత ఇందులో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం ఆధార్‌తో అనుసంధానమైన ఫోన్ నెంబర్ తప్పనిసరి. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం రైతులు సంబంధించిన 24 అంశాలపై వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. రైతు పేరు, తండ్రి పేరు, జెండర్, పుట్టిన తేదీ, ఆధార్ నెంబర్, నివాస చిరునామా, భూమి వివరాలు, రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామం, దగ్గరలోని మార్కెట్ పేరు, కౌలు రైతా, సొంత రైతా, పాస్‌బుక్ నెంబర్, ఆ రైతుకు మొత్తం ఎంత భూమి ఉంది.. అందులో ఎన్ని ఎకరాల్లో పత్తి సాగు చేశారు, ఏ రకమైన పత్తి సాగు చేశారు, వంటి వివరాలు నింపాలి. ఆధార్‌కార్డు, పాస్‌బుక్, రైతు ఫోటో అప్‌లోడ్ చేయాలి. ఈ వివరాలకు సంబంధించిన డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాలి. ఇన్ని వివరాలతో రైతులు ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

సిసిఐ కొనుగోళ్లు ఆలస్యం..?

ఇప్పటికే పత్తి రైతులు ఇంటికి చేర్చుతూ... అమ్ముకుంటున్నారు. తరుణంలో గ్రామంలో దళారులు క్వింటా రూ.5 వేల నుంచి రూ.6 వేలు వరకే ధర పెట్టి కొంటున్నారని రైతులు వాపోతున్నారు. ఈనెల 21 నుంచి సిసిఐ కొనుగోలు ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు. ఇప్పటికే చాలా ఆలస్యమైందని, వెంటనే సిసిఐ కేంద్రాలు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

- రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ బొజ్జమ్మ

ప్రజాశక్తి -దేవనకొండ

విత్తనాలను పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు

రాయితీపై అందిస్తున్న శనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ఉచ్చీరప్ప కోరారు. సోమవారం స్థానిక రైతు సేవా కేంద్రంలో ఎఒ బి.ఉషారాణి ఆధ్వర్యంలో రాయితీ శనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. క్వింటా పూర్తి ధర రూ.7,800 కాగా రాయితీ రూ.1,950 పోను రైతు రూ.5,850 చెల్లించాలని తెలిపారు. రైతులు ఆధార్ కార్డు, పాస్ బుక్ తీసుకెళ్లి నమోదు చేసుకుని శనగ విత్తనాలను తీసుకోవాలన్నారు. కూటమి నాయకులు వెంకటరాముడు, అలారుదిన్నె మల్లయ్య, రామారావు నాయుడు, మల్లికార్జున గౌడ్, గిడ్డయ్య గౌడ్, నాగరాజు గౌడ్, కాకర్ల శాంతికుమార్, మాల బండ్లయ్య, కిరణ్ కుమార్, బోడ రవికుమార్, కటిక ఉచ్చీరప్ప, మాజీ సైనిక ఉద్యోగి రామాంజనేయులు, ఎఇఒ రంగన్న, అబ్దుల్ సలాం, విహెచ్ఎ హసీనా పాల్గొన్నారు.

వర్ష ప్రభావంతో చేనేతల ఇబ్బందులు

- చేనేత కార్మిక సంఘం నాయకులు ఎల్లేష్

ప్రజాశక్తి - నందవరం

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వర్ష ప్రభావంతో గత మూడు నెలలుగా నాగలదిన్నె గ్రామానికి చెందిన చేనేతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చేనేత కార్మిక సంఘం నాయకులు జి.ఎల్లేష్ తెలిపారు. ఆదుకోవాలని చేనేతలతో కలిసి సర్వే డిప్యూటీ తహశీల్దార్ మహేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈఏడాది కురుస్తున్న భారీ వర్షాలకు చేనేత కాలనీ వాసులు పనుల్లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షం కురిసిన రోజు వర్షపు నీరు ఊట రూపంలో మగ్గం గుంతలోకి వస్తున్నాయని తెలిపారు. ఆ నీరు పూర్తిగా ఇంకిపోవడానికి 15 రోజులు సమయం పడుతోందని, ఆ సమయంలో మగ్గం వేయడానికి వీలు కావడం లేదని చెప్పారు. ఇలా వర్షం పడిన ప్రతిసారీ ఆటంకం ఏర్పడుతోందని తెలిపారు. సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు గతంలో కోరగా తూతూమంత్రంగా సందర్శించి, విచారణ ముగించారని చెప్పారు. అక్కడికి వచ్చిన అధికారులకు తమ సమస్యలను వివరిస్తే సమస్యను వినకపోగా విసుక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు స్పందించి గ్రామాన్ని సందర్శించాలని కోరారు. మూడు నెలలుగా ఉపాధి లేక నష్టాల్లో ఉన్న తమకు నష్టపరిహారం అందేలా చూడాలని తెలిపారు. కె.చిన్న ఆదెన్న, టి.రమేష్, టి.శాంతి, ఇందుమతి, శశిరేఖ, కె.ఈరమ్మ, శకుంతలమ్మ పాల్గొన్నారు.

వైసిపికి ఝలక్..!

- వైస్ ఎంపిపి, బీసీ సెల్ తాలూకా అధ్యక్షులు టిడిపిలో చేరిక

- పదవికి, వైసిపికి రాజీనామా

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల వైస్ ఎంపిపి టి.రమణి కుమారి, ఆమె భర్త వైసిపి బీసీ సెల్ తాలూకా అధ్యక్షులు టి.మురళీ నాయుడు దంపతులు వైసిపికి ఝలక్ ఇచ్చారు. సోమవారం రమణి కుమారి వైస్ ఎంపిపి, ఎంపిటిసి-2 పదవులకు రాజీనామా చేసి ఎంపిడిఒ మణి మంజరికి పత్రాన్ని అందజేశారు. ఆమె భర్త టి.మురళీ నాయుడు కూడా వైసిపి బీసీ సెల్ తాలూకా అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం తన మద్దతుదారులతో కలిసి వాహనాల్లో ఎమ్మిగనూరుకు వెళ్లారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి, తణుకు ఎమ్మెల్యే ఎ.రాధాకృష్ణ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా మురళీ నాయుడు మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందని తెలిపారు. ప్రభావితమైన యువ నాయకులు మురళీ నాయుడు, రమణి కుమారి దంపతులు వైస్ ఎంపిపి, ఎంపిటిసి పదవులకు రాజీనామా చేసి టిడిపిలో చేరారని చెప్పారు. రాఘవేంద్ర నాయుడు, తిరుపతయ్య నాయుడు, మేకల మునెప్ప, నజీర్ సాహెబ్, గౌవుండా రహంతుల్లా, టమోటా హుస్సేన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో టిడిపిలో చేరుతున్న నాయకులు

రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న రమణి కుమారి

'ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే వలసలు'

ప్రజాశక్తి- దేవనకొండ

జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో ప్రారంభమైన వలసలకు ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమని వ్యకాస జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.వీరశేఖర్, కెవి.నారాయణ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పశ్చిమ ప్రాంతంలో వలసలను నివారించంలో పాలకుల వైఫల్యం కనిపిస్తోందని విమర్శించారు. అతివృష్టి, అనావృష్టితో ఈ ప్రాంతం నిత్యం సంక్షోభంలో ఉంటుందని, కరువులో మునిగి తేలుతుందని పేర్కొన్నారు. ఈ ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాలకు పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, అక్టోబర్ మొదటి, రెండో వారంలోనే వలసలు ప్రారంభమయ్యాయని తెలిపారు. పని చేసే చోట వలస కార్మికుల పరిస్థితి దుర్భరంగా ఉంటుందని, గ్రామాల్లో గౌరవంగా బతికిన వారు అక్కడ ఫుట్‌పాత్‌ల మీద, మురుగు కాలువల వద్ద బతుకులు ఈడ్చే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. చాలా సందర్భాల్లో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి కూడా ఉందని తెలిపారు. వలసల నివారణకు ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పశ్చిమ ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టులు వేదవతి, హంద్రీనీవా, ఆర్‌డిఎస్ వరద కాలువ, గురు రాఘవేంద్రపై ప్రత్యేక దృష్టి పెట్టి పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

కల్తీ మద్యంపై సిబిఐ విచారణ చేపట్టాలి

- ఎమ్మెల్యే విరుపాక్షి

ప్రజాశక్తి-ఆలూరు

కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్న కూటమి ప్రభుత్వంపై సిబిఐ విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే బి.విరుపాక్షి కోరారు. సోమవారం విరుపాక్షి ఆధ్వర్యంలో ప్లకార్డులు చేతపట్టి నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా ఎక్సైజ్ కార్యాలయానికి వెళ్లి సిఐ లలిత దేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి నాయకులు జేబులు నింపుకునేందుకు నకిలీ మద్యం తయారు చేస్తూ ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్నారని విమర్శించారు. ప్రయివేట్ వ్యక్తులకు మద్యం తయారీకి అనుమతులు ఇచ్చి నకిలీ మద్యంతో ప్రాణాలు తీస్తున్న వారిపై కూటమి ప్రభుత్వం ఎలాంటి చర్యలూ తీసుకోలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి నకిలీ మద్యం కుంభకోణంపై దర్యాప్తు చేయడానికి అనుకూలంగా ఉండే సిట్ అధికారులను నియమించారని, సిట్ అధికారులతో కాకుండా సిబిఐకి ఇచ్చి దర్యాప్తు చేయించాలని కోరారు. వైసిపి నాయకులు మల్లికార్జున, వీరేష్, ఎస్‌కె.గిరి, భాస్కర్ నాయుడు, వెంకటేశులు, కొట్టాల రాజు, బాబు, తిక్క స్వామి పాల్గొన్నారు. **ఆదోనిలో** ప్రదర్శన చేపట్టి ఎక్సైజ్ సిఐ సైదులుకు వినతిపత్రం ఇచ్చారు. అంతకుముందు ప్రదర్శనకు అనుమతి లేదని వన్‌టౌన్ సిఐ శ్రీరామ్, టూ టౌన్ ఎస్ఐ రామ్‌నాథ్ అభ్యంతరం తెలిపి అడ్డుకున్నారు. పదిమందికి మాత్రమే అనుమతి ఇవ్వడంతో ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీసు స్టేషన్ చేరుకుని వినతిపత్రం ఇచ్చారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ దేవదాస్, నాయకులు వైస్ ఛైర్మన్ నరసింహులు, మహిళా నాయకులు శ్రీలక్ష్మి, కల్పవల్లి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఫయాజ్ అహ్మద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏసోబు, పట్టణ అధ్యక్షులు దేవా, కౌన్సిలర్ చలపతి, ఫ్రాన్సిస్, నాయకులు సాయిరాం, చిరు, నారాయణ, మదిరే వెంకటేష్, రామకృష్ణ, తాయన్న ఉన్నారు. **కోసిగిలో** వైసిపి నిరసన చేపట్టింది. ర్యాలీ నిర్వహించి, కల్తీ మద్యం తయారీదారులపై సిబిఐ ద్వారా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ ఎస్ఐ కార్తీక్ సాగర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి, యువనేత వై.ధరణీ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి జిల్లా కార్యదర్శి పి.మురళీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎక్సైజ్ స్టేషన్ ముందు నాయకులు, కార్యకర్తలతో కలిసి ధర్నా చేపట్టారు.

ఆలూరులో ఎక్సైజ్ సిఐకి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

ఆదోనిలో...

కోసిగిలో ఎక్సైజ్ ఎస్ఐకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

IN THE COURT OF THE III ADDL JUNIOR CIVIL JUDGE KURNOOL
O.S. NO. 971/2025

M.Satyanarayana. …Petitioner

-Vs-

R. Bala Krishna S/o Subbaiah,
Aged about 55 years, Hindu, Business,
Flat no. 301, Sri Kamal residency,
Venkata Ramana Colony, Kurnool. …Respondent

SUMMONS TO DEFENDANT

వాది తన ప్రామిసరి నోటు బాకీ రాబట్టు కొనుటకు నీ పై దావా దాఖలు చేసియున్నారు. మీకు ఏమైనా ఆక్షేపణ ఉన్న యెడల 27-11-2025 వ తేదీ ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరపున న్యాయవాది ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల అబ్యంతరములు తెలుపుకొనవలను, లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు

వాయిదా : 27-11-2025

T.ESWAR BABU,
Advocate for Petitioner,
Kurnool.

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కృషి

- ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది

- యుటిఎఫ్ నాయకులు దావీదు, ఎల్లప్ప

ప్రజాశక్తి - నందవరం

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైందని, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ఉపాధ్యాయులు కృషి చేయాలని యుటిఎఫ్ నాయకులు ఎస్.దావీదు, జె.ఎల్లప్ప, దేవపాల్ తెలిపారు. సోమవారం మండల విద్యా వనరుల కేంద్రంలో కొత్తగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తిలోకి రావడానికి ఎంతో కష్టపడి.. కఠినమైన పోటీని ఎదుర్కొని ఉద్యోగాలను సాధించామని తెలిపారు. ఆ వృత్తికి న్యాయం చేయాలని కోరారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన, నైతిక విలువలతో కూడిన విద్యనందించాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేయాలన్నారు. విద్యార్థుల సంఖ్య పెరిగితేనే ప్రభుత్వ పాఠశాలలు నిలబడతాయని, భవిష్యత్తు తరాలకు ఉపాధ్యాయ పోస్టులు వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. నూతన ఉపాధ్యాయులను వారు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. మండల అధ్యక్షులు వెంకట్రాముడు, భాగ్యరాజు, జయరాజు, పరమేష్, రాజేష్, మద్దయ్య, మహేష్, నరసన్న పాల్గొన్నారు. **మంత్రాలయం** ప్రాథమిక పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఎంఇఒ మొయినుద్దీన్ మాట్లాడారు. మండలంలో 77 ఎస్‌జిటి, 16 ఉర్దూ పాఠశాలకు మొత్తం 93 మంది ఉపాధ్యాయులు విధుల్లో చేరారని తెలిపారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విధుల కేటాయింపు జరిగిన ఉపాధ్యాయులు వెంటనే బాధ్యతలు స్వీకరించాలని తెలిపారు. కేటాయింపు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మాధవరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్, సిఆర్‌పిలు నరసన్న గౌడ్, బంగారప్ప పాల్గొన్నారు. **గోనెగండ్ల** మండలంలోని వివిధ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ఎంపికైన 80 మంది ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ కార్యాలయంలో విధుల్లో చేరారు. ఎంఇఒలు జి.రామాంజనేయులు, ఎం.నీలకంఠ మాట్లాడారు. మండలంలోని అక్షరాస్యత శాతం పెంపొందించడంలో, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో ఉపాధ్యాయుల సేవలు అమూల్యమని తెలిపారు. యుటిఎఫ్ నాయకులు నరసింహులు, లింగన్న, వి.రాముడు పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలో 100 మంది ఉపాధ్యాయులు విధుల్లో చేరినట్లు ఎంపిడిఒ తిమ్మారెడ్డి తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత సెకండరీ గ్రేడ్ టీచర్స్ 85 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు స్కూల్ అసిస్టెంట్లు 15 మంది విధుల్లో చేరినట్లు చెప్పారు.

నందవరంలో మాట్లాడుతున్న నాయకులు

కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఘనంగా శ్రీరాములు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - హాలహర్వి

హాలహర్వి బస్టాండ్ ఆవరణంలో టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి తనయుడు వైకుంఠం శ్రీరాములు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం గ్రామ అధ్యక్షులు అసుండి శ్రీధర్ మాట్లాడుతూ... వైకుంఠం కుటుంబం టిడిపి కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు మేలు చేసిందని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, వచ్చే ఐదేళ్లలో ఆలూరును అభివృద్ధి చేసి వచ్చే ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరవేస్తామని చెప్పారు. మారుతి, తిమ్మప్ప, రామాంజి పాల్గొన్నారు.

ఘనంగా కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - గోనెగండ్ల

జెండావిష్కరణలో కెవిపిఎస్ నాయకులు

గోనెగండ్ల ఎస్సీ కాలనీలో కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కెవిపిఎస్, ఎస్‌జికెఎస్ ఆధ్వర్యంలో ఎపిడికెఎస్ మండల అధ్యక్షులు మారేష్ జెండా ఆవిష్కరణ చేశారు. ముందుగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి వార్డు మెంబర్ నరసన్న, యువ నాయకులు మునిస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళితులు సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని కోరారు. కాటికాపరుల సంఘం నాయకులు శంకర్, తిమ్మప్ప, మల్లికార్జున, నరసింహుడు, రంగన్న, కెవిపిఎస్ నాయకులు కృష్ణ, బతకన్న, రోగన్న, మాజీ ఎంపిటిసి నరసింహుడు పాల్గొన్నారు.

IN THE COURT OF THE III ADDL JUNIOR CIVIL JUDGE KURNOOL
O.S. NO. 967/2025

M.Vasavi. …Petitioner

-Vs-

R. Bala Krishna S/o Subbaiah,
Aged about 55 years, Hindu, Business,
Flat no. 301, Sri Kamal residency,
Venkata Ramana Colony, Kurnool. …Respondent

SUMMONS TO DEFENDANT

వాది తన ప్రామిసరి నోటు బాకీ రాబట్టు కొనుటకు నీ పై దావా దాఖలు చేసియున్నారు. మీకు ఏమైనా ఆక్షేపణ ఉన్న యెడల 20-11-2025 వ తేదీ ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరపున న్యాయవాది ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల అబ్యంతరములు తెలుపుకొనవలను, లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు

వాయిదా : 20-11-2025

T.ESWAR BABU,
Advocate for Petitioner,
Kurnool.

మౌలిక సదుపాయాలే కల్పనే లక్ష్యం

- కౌన్సిలర్ కొండారెడ్డి కీర్తన కిశోర్

ప్రజాశక్తి - ఆదోని

పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్

ఆదోని మున్సిపాలిటీ 33వ వార్డులో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామని కౌన్సిలర్ కొండారెడ్డి కీర్తన కిశోర్ తెలిపారు. పట్టణంలోని 33వ వార్డు టిజిఎల్ కాలనీలో రూ.16 లక్షల జనరల్ ఫండ్ ద్వారా జరుగుతున్న పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిజిఎల్ కాలనీలో రూ.90 లక్షలు, గౌరీ గోపాల్ కాలనీలో రూ.48 లక్షలు, నూనె గేరిలో రూ.6 లక్షలతో తాగునీటి పైపులైన్ ఏర్పాటు, వడ్డే గేరిలో రూ.10 లక్షలతో పైపు లైన్ నిర్మాణం, బొబ్బలమ్మ గుడి వద్ద సిమెంట్ రోడ్డు, డ్రెయినేజీలు కల్వర్టులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులు చేపట్టి, తమ కుటుంబ సభ్యులపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని చెప్పారు. ఇందుకు సహకరించిన మున్సిపల్ అధికారులకు, మున్సిపల్ కౌన్సిల్‌కు, కాంట్రాక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఐదుసార్లు కౌన్సిలర్‌గా ప్రజలకు సేవ చేశామన్నారు. మరోసారి సేవ చేసుకునే అవకాశం ప్రజలు కల్పించేలా వారికి అందుబాటులో ఉంటున్నామని చెప్పారు.

జిఒ 99ని రద్దు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఆస్పరి

జిఒ 99ని రద్దు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. సమ్మెలో ఉన్న వైద్యులకు మద్దతుగా సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాస్పత్రి ఎదుట ఎఎన్ఎం, ఆశా వర్కర్లతో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీనియర్ వైద్యులకు ప్రమోషన్లు, ట్రైబల్ ఏరియాలో పని చేస్తున్న వైద్యులకు, 104 అంబులెన్స్ సిబ్బందికి అలవెన్స్ ఇవ్వాలని కోరారు. లేకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సూపర్‌వైజర్లు వసంతమ్మ, బాష, ఎఎన్ఎంలు సంధ్యారాణి, సత్యమ్మ, రుద్రమ్మ, వసుంధర, శకుంతల పాల్గొన్నారు.

'మోడీ సభను విజయవంతం చేద్దాం'

ప్రజాశక్తి - కౌతాళం

ఈనెల 16న ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రధాని మోడీ పర్యటనను విజయవంతం చేద్దామని కూటమి నాయకులు తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు, తుంగభద్ర బోర్డు ప్రాజెక్టు ఛైర్మన్ టిప్పు సుల్తాన్, సీనియర్ నాయకులు అడివప్ప గౌడ్, సహకార సంఘం అధ్యక్షులు వెంకటపతి రాజు, మారెప్ప కోరారు. సోమవారం స్థానిక రైతు సేవా కేంద్రంలో అధికారులు, కూటమి నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 'సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్'కు వస్తున్న దేశ ప్రధానికు స్వాగతం పలికి బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి కల్యాణ్, ఐటి శాఖ మంత్రి లోకేష్‌కు మద్దతుగా నిలవాలని తెలిపారు. బాధ్యతలు తీసుకున్న ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కోరారు. ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్, టిడిపి పట్టణ అధ్యక్షులు రాజానందు, వీరేష్, రామలింగ, చంద్ర, జనసేన నాయకులు రామాంజనేయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

IN THE COURT OF THE III ADDL JUNIOR CIVIL JUDGE KURNOOL
E.P. NO. 360/2022 IN O.S. NO. 619/2020

M. Satyanarayana. …Decree holder

-Vs-

B.V. Vijaya Kumar died rep by legal heirs
1. B.Sarala W/o Late B.V. Vijaya Kumar, Aged about 53 years, Hindu, House wife.
2. B.Gowtham S/o Late B.V. Vijaya Kumar, Aged about 36 years, Hindu, Business,
3. B. Mounica D/o Late B.V. Vijaya Kumar, Aged about 30 years, Hindu, Student, ...JDRs

All are R/o flat no.301, 3rd floor, M.S.9, The Nest Apartment, Nehru Nagar, Kurnool.

ORDER 21 RULE 66 OF CPC NOTICE

పై అర్జీదారుడు మీ యొక్క స్థిరాస్తిని కోర్టు ద్వారా అమ్మవలసినదిగా కోరుతూన్నాడు. వేలం షరతులను నిర్ణయించుటకుగాను, కోర్టువారు 29-10-2025వ తేదీన పై కేసు వాయిదా వేసియున్నారు. మీకు ఏమైనా ఆక్షేపణ ఉన్న యెడల 29-10-2025వ ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరపున న్యాయవాది ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల అబ్యంతరములు తెలుపుకొనవలను, లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు

వాయిదా : 29-10-2025

T.ESWAR BABU,
Advocate for DHR,
Kurnool.

చదివిన పాఠశాలకే ఉపాధ్యాయురాలిగా

- ఇది మహాలింగమ్మ విజయగాథ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

తాను చదువుకున్న పాఠశాలలోనే ఉపాధ్యాయురాలిగా బోధించడం ఆనందించదగ్గ విషయం. ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామానికి చెందిన హెచ్.మహాలింగమ్మ ప్రాథమిక విద్య, అలాగే ఉన్నత విద్య గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే పూర్తి చేశారు. 2017-18లో పదో తరగతి పూర్తి చేశారు. ఇటీవల మెగా డీఎస్సీలో భాగంగా మహాలింగమ్మ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. సోమవారం పెద్దహరివాణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ టీచర్‌గా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్ర రెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు హెచ్.రాము ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఆమె మాట్లాడుతూ... కర్ణాటక రాష్ట్రం బళ్లారిలో ఇంటర్, డిగ్రీ, బిఇడి పూర్తి చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగం రావడం సంతోషంగా ఉందన్నారు. స్వగ్రామంలోనే ఉపాధ్యాయురాలిగా పని చేయడం గర్వంగా ఉందని తెలిపారు. తనకు పూర్తి సహకారం అందించిన తల్లిదండ్రులతో పాటు గ్రామ అభ్యుదయ సంఘం అధ్యక్షులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు హెచ్.రాముకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నతనం నుంచి లక్ష్యం ఏర్పరచుకొని దానికి అనుగుణంగా బాటలు వేసుకోవాలన్నారు. ఇదే పాఠశాలలో చదివి ఇక్కడే ఉద్యోగం రావడం ఆనందంగా ఉందని, తనతో పాటు సీనియర్ ఉపాధ్యాయులు ఈర్లింగప్ప, జవనికి మల్లికార్జున, బిపి.శివరాజ్ ఇదే పాఠశాలలో చదివి ఉద్యోగం చేయడం గ్రామానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఉపాధ్యాయులు నాగేంద్రుడు, శివకుమార్, సొసైటీ ఛైర్మన్ ఆదిశేషిరెడ్డి, టిడిపి నాయకులు చిదానంద, బసవరాజ్, నాగరాజు, శేషు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న సిబ్బంది

మోడీ పర్యటనను వ్యతిరేకించండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మన జిల్లాకు ,రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేసిన మోడీ గో బ్యాక్ అని కర్నూలు నగరంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ,కర్షకులు, వాణిజ్య వర్తకులు ప్రతి ఒక్కరు ఐక్యంగా నరేంద్ర మోడీ పర్యటనకు వ్యతిరేకించాలని సిపిఎం నగర కార్యదర్శి ఎం రాజా శేఖర్, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎండి షరీఫ్‌లు కోరారు. సోమవారం ప్రజలకు కరపత్రాలు పంచుతూ మాట్లాడారు.మోడీ ప్రభుత్వం 10 సార్లు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ రాష్ట్రానికి మన జిల్లాకు గాని ఎటువంటి లాభం చేకూరాలేదన్నారు. ప్రతి బడ్జెట్లోనూ మనకు మొండి చెయ్యి చూపించే తప్ప మనకు తగిన ప్రాధాన్యత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇవ్వలేదని వివరించారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి సాక్షిగా ఆంధ్ర ప్రజలకు ప్రత్యేక హోదా ఇస్తామని అది కూడా 15 సంవత్సరాల వరకు ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పిన మోడీ ,షాలు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామికి శఠగోపం పెట్టిన ఘనత వారిదని వారు నిప్పులు చెరిగారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్కటి కూడా విభజన హామీలు అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలందరూ కూడా 16వ తేదీన మన ప్రధాని మోడీ వస్తున్న సందర్భంగా వామపక్షపార్టీల నిరసనకు మద్దతు తెలపాలన్నారు.

బిఇడి కళాశాలల పై విచారణ చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ యూనివర్సిటీ పరిధిలోని బిఇడి కళాశాలలపై విచారణ చేయాలనిరాయల సీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం రాయలసీమ యూనివర్సిటీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఇడి కళాశాలలకు ఎలాంటి వసతులు, భవనాలు లేకపోయినా వర్సిటీ అఫ్లిలియేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. శారద, నాయక్ కళాశాలలు భవనాలు లేకపోయినా గుర్తింపు ఇచ్చారన్నారు. కళాశాలలకు గుర్తింపు జారీ చేయడంలో రిజిస్ట్రర్ బోయ విజయకుమార్ నాయుడు నిబంధనలను తుంగలో తొక్కారన్నారు.వెంటనే వర్సిటీ రిజిస్ట్రార్ పై విచారణ చేయాలన్నారు. ఆయనను ఈ పదవి నుండి తప్పించి యోగివేమన వర్సిటీకి పంపాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ నాయకులు భూపాల్,సాయి కిరణ్,శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు

రైతులకు నష్టపరిహారం ప్రకటించాలి

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

ఓర్వకల్ పారిశ్రామిక వాడలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ప్రకటించాలని సిపిఎం మండల కార్యదర్శి బి.నాగన్న డిమాండ్ చేశారు. సోమవారం ఓర్వకల్ మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన సమావేశంలో బి.నాగన్న మాట్లాడుతూ ఈనెల 16న జిల్లాకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్నారన్నారు. ఓర్వకల్ పారిశ్రామిక వాడలో నిరుపేదలు సాగు చేస్తున్నటువంటి భూములను ఎపిఐఐసి తీసుకుందన్నారు. ఇప్పటివరకు ఆ భూములకు పరిహారం చెల్లించలేదని పేర్కొన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసే పరిశ్రమల్లో స్థానిక యువతకు 75శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

డాక్టరేట్ ప్రదానం ...

ఎస్‌వియు ఆంత్రోపాలజీ విభాగానికి గౌరవం..

ప్రజాశక్తి- వెల్దుర్తి

ఎస్‌వియు (శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం) ఆంత్రోపాలజీ విభాగానికి చెందిన పరిశోధకుడు నాయకంటి రాంబాబు డాక్టరేట్ (పిహెచ్‌డి) పట్టా అందుకున్నారు. ప్రొఫెసర్ చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో రాంబాబు తన పరిశోధన పూర్తి చేశారు. ఈ పరిశోధనలో కర్నూలు జిల్లా వెల్దుర్తి పట్టణానికి చెందిన మాదిగ సామాజిక వర్గంలో ఆరోగ్య స్థితిగతులపై విశ్లేషణాత్మక అధ్యయనం చేయడం విశేషం. గిరిజనుల జీవన విధానం, ఆరోగ్యపు అలవాట్లు, ప్రభుత్వ వైద్య సేవల వినియోగం వంటి అంశాలను లోతుగా పరిశీలించి సమగ్రమైన నివేదికను సమర్పించారు. విద్యారంగంలో రాంబాబు సాధించిన ఈ డాక్టరేట్ పట్టా ఎస్‌వియు ఆంత్రోపాలజీ విభాగానికి ప్రతిష్టతను తెచ్చింది. విద్యా ప్రగతిలో కొత్త దిశగా అడుగులు వేస్తున్న ఈ సాధన విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అవుతోంది. విశ్వవిద్యాలయ వర్గాలు, సహచర అధ్యాపకులు, స్నేహితులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో గిరిజన ఆరోగ్యాభివృద్ధి రంగంలో రాంబాబు పరిశోధనలు మరింత విలువైన మార్గదర్శకంగా నిలుస్తాయని విద్యావర్గాలు అభిప్రాయపడ్డాయి.

విద్యార్థులకు ఆదర్శం: నాయకంటి రాంబాబు వంటి యువ పరిశోధకులు సామాజిక సమస్యలపై శాస్త్రీయ దృష్టితో పరిశోధన చేయడం విద్యారంగానికి గర్వకారణం. ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థుల్లో పరిశోధనపై ఆసక్తి పెంపొందించేలా ఉన్నాయి.

సిపిఆర్‌తో ప్రాణాలను కాపాడవచ్చు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

హృదయ శ్వాస పునరుద్ధరణ (సిపిఆర్) తో ప్రాణాలను కాపాడవచ్చునని కెఎంసి అనస్థీషియా విభాగం ఆధ్వర్యంలో సిపిఆర్ అవేర్నెస్ వీక్ కర్నూలు మెడికల్ కాలేజీలో నేషనల్ ఎమర్జెన్సీ లైఫ్ సపోర్ట్ అయిన సిపిఆర్ అవగాహన వారోత్సవాలు అక్టోబర్ 13 -17 వరకు అనస్థీషియా విభాగం విభాగాధిపతి డాక్టర్ విశాల అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. కెఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో మృదయ శ్వాస పునరుద్ధరణ ద్వారా ప్రాణాలను కాపాడవచ్చునని సమాజంలో విస్తృతంగా దీనిపై అవగాహన అవసరమనిఅన్నారు. అత్యవసర పరిస్థితి ఎవరికైనా రావచ్చని సిపిఆర్ పై అవగాహన ఉంటే సాధారణ పౌరులు కూడా సిపిఆర్ చేసి పౌరుల ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. అనస్తిస్థీషియా విభాగపు అధిపతి డాక్టర్ విశాల సిపిఆర్ ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. ప్రాణాలను కాపాడే అతి ముఖ్యమైన సిపిఆర్ ప్రాముఖ్యతనే గుర్తిస్తున్నానని దాని నేర్చుకుంటానని తోటి వ్యక్తులకు అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు సహాయపడతానని అందరికీ అవగాహన కలిగించడానికి సహాయపడతానని అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా నిలబడే సమాజ నిర్మాణానికి సహకరిస్తారని బాధ్యత తీసుకుంటారని తెలిపే ప్రతిజ్ఞను అనస్తిస్థీషియా విభాగపు ప్రొఫెసర్ డాక్టర్ రామ్ శివ నాయక్ విద్యార్థులతో ఉపాధ్యాయులచే చేయించారు. అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ కాన్ఫరెన్స్ లో కెఎంసి ఇఎన్‌టి పిజి విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినర్సమ్మ

ఇన్‌టి విభాగపు అసోసియేషన్ ఆఫ్ ఓటోలారింగోలజిస్ట్స్ ఆఫ్ ఇండియా (ఎఒఐ) ఆధ్వర్యంలో ఇటీవల విజయవాడలో నిర్వహించిన సౌత్ జోన్ స్థాయి సదస్సులో కర్నూలు మెడికల్ కాలేజీలో చదువుతున్న ఇఎన్‌టి విభాగపు పిజి తృతీయ సంవత్సరం విద్యార్థిని డాక్టర్ దివ్య నాగేశ్వరి క్విజ్ విభాగం లో గోల్డ్ మెడల్, టెంపొరల్ బోన్ డిషెక్షన్‌లో డాక్టర్ షేఖ్ షాజియా జబీన్ సిల్వర్ మెడల్ సాధించడం పట్ల కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ సదరు విద్యార్తులను, ఇఎన్‌టి విభాగపు ఇన్చార్జి అధిపతి డాక్టర్ హరికృష్ణను, వారి విభాగపు వైద్యులను అభినందించారు. ప్రిన్సిపల్‌ను కలిసిన వారిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లింగన్న ఎఎస్ఆర్ డా. ప్రేసిషరాన్, పిజిలు పాల్గొన్నారు.

స్థానిక సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలో స్థానిక సమస్యలు ఎక్కడ చూసినా కోకొల్లలు గా ఉన్నాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి. నిర్మల ఘాటుగా విమర్శించారు. కర్నూలు రెండవ వార్డు ఖల్లా వీధిలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలోభాగంగా ఆమె స్థానికులతో కలిసి సమస్యలపై పాదయాత్ర చేశారు. సిపిఎం నాయకులు అబ్దుల్ రెహమాన్ అధ్యక్షతన నిర్వహించారు. పి.నిర్మల, సిపిఎం సీనియర్ నాయకులు డి. పార్వతయ్య,నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎండి. షరీఫ్ లు మాట్లాడారు. కర్నూలు నగరంలోని పాలకమండలి మున్సిపల్ అధికారులు, కమిషనర్లు స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఏం మాత్రం చిత్తశుద్ధి కనిపించకపోవడం చాలా విచారకరమన్నారు. వీధిలలో మంచినీరు సరఫరా సరిగ్గా జరగడంలేదని, ప్రజలకు సరిపడా నీరు అందించడంలో కార్పొరేషన్ ఘోరంగా వైఫల్యం చెందిందని వారు మండిపడ్డారు. కరెంటు స్తంభాలు కరిగిపోయి, తుప్పు పట్టి పడిపోవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ అధికారులు గానీ పాలకులుగాని ఏ మాత్రం పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. ఖల్లా వీధిలో ఉన్న పురుషుల మరుగుదొడ్లనుప్రజల వాడకంలోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు..లేనిచో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సిపిఎం నాయకులు మద్దిలేటి ,జావిద్, రాజేంద్ర బాబు, యాకూబ్‌బాష, వెంకటేశ్వర్లు, అబ్దుల్లా, ఎలీషా, వలి బాషా, రియాజ్, గౌస్ బాషా, సయ్యద్,షేక్షావలి పాల్గొన్నారు.

విభజన హామీలు అమలు చేయని ప్రధాని పర్యటనతో ప్రయోజనమేంటి?

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయని ప్రధాన పర్యటన దేనికని సిపిఐ ఆఫీస్‌లో నరేంద్ర మోడీ గో బ్యాక్ అనే కరపత్రాన్ని విడుదల చేశారు. సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె. జగన్నాథం, సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, సిపిఐ ప్రజాసంఘాలైన ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పి.శ్రావణి, నగర సహాయ కార్యదర్శి దంపోలం శ్రీనివాసరావు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్నచ నగర కార్యవర్గ సభ్యులు బిసన్న భద్ర కుమార్ నల్లన్న మహిళా సమాఖ్య నగర నాయకురాలు పావని, నాగరాజు రాముడు తదితరులు కరపత్రం విడుదల చేశారు. జగన్నాధం, రామకష్ణారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ జిఎస్‌టి సుంకాల తగ్గింపు ఘనకార్యం గురించి మాట్లాడేందుకు ఈ నెల 16న కర్నూలుకు వస్తున్నాడన్నారు. అక్టోబర్ 16న మోడీ పర్యటనను నిరసిస్తూ 15న జిల్లా వ్యాప్తంగా నల్లజెండాలతో జరుగు ప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు కోరారు.

రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి

నాగ మధు యాదవ్‌లి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగమధు యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిఎస్‌టి విధానం వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగకరం లేదని ,గతంలో కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసిందన్నారు. జిఎస్‌టి తగ్గించినట్లు మోడీ ప్రచారం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. కర్నూలుకు మోడీ వస్తున్న సందర్భంగా రాయలసీమ లోని సాగునీటి ప్రాజెక్టులపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.. బుందేల్‌ఖండ్ తరహా ప్రాజెక్టును ప్రకటించాలన్నారు. సమావేశంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనిద్ రాయల్ యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, శ్రీధర్ గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు.

రాష్ట్ర విభజన హామీలు అమలు చేయాలి

సామాన్య మధ్యతరగతి లకు జిఎస్‌టి ధర తగ్గించాలి?

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్: రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయాలని కర్నూలు నగరంలో 12వ వార్డు వడ్డగేరి ప్రాంతంలో సిపిఎం నాయకులు అబ్దుల్ దేశాయ్,నాగస్వాములు, ఎస్ఎండి మూసా, చాంద్ బాషా పర్యటన సందర్భంలో డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు 100 రోజుల్లో ధరలు తగ్గిస్తామని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చంద్రబాబు నాయుడు, నరేంద్ర మోడీ మాయ మాటలు చెప్పి అధికారంలో వచ్చారన్నారు. అధికారం వచ్చి 15 నెలలైనా ప్రజలకు ఏమాత్రం ధరలు తగ్గించలేదని, జిఎస్‌టి ధరలు తగ్గించామన్నారు. కేంద్రంలో రూ. 45 వేల కోట్ల భారాన్ని తగ్గించి పండగ చేసుకోమంటున్నారన్నారు. నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ వాపక్ష నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలో ఉన్న ప్రజానీకమంతా ఈనెల 15 నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.